జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
బుధవారం 1, జనవరి 2025 పేజీలు 7

తెలంగాణ ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

– ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

వరంగల్ సిటీ, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి): భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం-2025 ఆరంభం సందర్భంగా వేడుకలను ప్రశాంతంగా, ఆనందంగా, ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా జరుపుకోవలసిందిగా, మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని యువతకు ఎంపీ రవిచంద్ర హితవు పలికారు. కొత్త ఆలోచనలు, ఆకాంక్షలు,సుస్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, నిబద్ధత,పట్టుదలతో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఎంపీ వద్దిరాజు యువతను కోరారు. కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో తులతూగాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎంపీ రవిచంద్ర అభిలషించారు.

జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

– కలెక్టర్ డా.సత్య శారద

వరంగల్ సిటీ, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి): జిల్లా అభివృద్ధిలో భాగంగా 2024 మిగిల్చిన మధురస్మృతులు విజయాలను గుర్తుచేసుకుంటూ, వాటి కోసం కష్టించిన వారందరికీ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ధన్యవాదాలు తెలిపారు. కొత్త సంవత్సరం 2025 లో, ప్రజలందరికి సుఖ సంతోషాలు కలగాలని, చేపట్టిన పనులన్నీ నిర్విఘ్నంగా విజయవంతం కావాలని, వరంగల్ జిల్లా అభివృద్ధిలో పోటీపడుతూ మరిన్ని విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాక్షించారు.

రైతు భరోసా లేనట్లేనా?

పాత అప్పులు తీర్చలేక..కొత్త అప్పులు పుట్టక రైతుల అవస్థలు

యాసంగికైనా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్

రైతులపై కాంగ్రెస్ చిన్నచూపు

సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి ప్రభుత్వంపై ఫైర్

4 లో..

మొగుళ్లపల్లి డిసెంబర్ 31 ప్రజాజ్యోతి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా రైతు భరోసా పథకం జాడేలేదని, ఇప్పటికే వానకాలంలో పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టిన రేవంత్ ప్రభుత్వం..ఈ రబీ సీజన్‌లోనైనా రైతు భరోసాను ఇస్తుందా..? లేదా..?

సిపిఎం నేత బాణాల రాజయ్యను పరామర్శ

మరిపెడ,డిసెంబర్31(ప్రజాజ్యోతి)

మహబూబాద్ జిల్లా మరిపెడ మండల సిపిఎం నాయకులు బాణాల రాజన్న మనుమడు కుమారుని కొడుకు బాణాల సాత్విక్ (3) డిసెంబర్ 30న హైదరాబాదులో అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే సిపిఎం నాయకులు హుటా హుటిన తాళ్ల ఉకల్ గ్రామంలోని మృదేహాన్ని సందర్శించారు. వారి కుటుంబానికి ప్రాగడ సంతాపం సానుభూతిని వ్యక్తం చేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా చిన్నారికి నివాళు లర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్,మండల నాయకులు జిన్నా లచ్చన్న, కందాల రమేష్, బోడ పట్ల రాజశేఖర్,అల్లి శ్రీనివాస్ రెడ్డి,నందిపాటి వెంకన్న,షరీఫ్, తాటికొండ అనంత చారి,పుల్లూరి దేవయ్య,బాణాల ఎల్లయ్య,దొంతు సోమయ్య,మమత,శైలజ తదితరులు ఉన్నారు.

రిజర్వేషన్లు రాజ్యాంగం కల్పించిన హక్కు

– అబ్బాయిపాలెం గ్రామ సభలో తహసీల్దార్ సైదులు

మరిపెడ,డిసెంబర్31(ప్రజాజ్యోతి)

ప్రభుత్వ పరమైన ఫలాలు పొందడం పౌరుల హక్కు అని,భారత రాజ్యాంగంలో పౌరుల కోసం బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి హక్కులు రూపొందించాలని మరిపెడ తాసిల్దార్ డీ సైదులు అన్నారు.)మంగళవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ ఆధ్వర్యంలో మరిపెడ మండలం అబ్బయిపాలెం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంపై పౌరులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ చదువు లేక ప్రభుత్వ పథకాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. భారత రాజ్యాంగంలో పౌరుల కోసం పొందుపరచిన రిజర్వేషన్లు, ప్రత్యేకంగా కేటాయించిన పథకాలు పొందడం కూడా మీ హక్కుగా భావించాలని తెలియజేశారు. అవసరాలను అర్జీ రూపంలో తీసుకొని వస్తే చట్టపరిధిలో న్యాయం చేస్తామన్నారు. ప్రతి ఒక్క మనిషికి రాజ్యాంగపరంగా జీవించే హక్కు ఉందని ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగనంత వరకు మీ స్వేచ్ఛను ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఆర్ శరత్ చంద్ర, ఏఎస్ఐ– హనుమంతు, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ల అధ్యక్షులు గుర్రాల రాములు,అబ్బాయి పాలెం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సమన్వయ సమావేశం

– ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెంకట్రావు

వెంకటాపురం,డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :

ములుగు జిల్లా వెంకటాపురం మండలం 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2025 నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ మంగళవారం హెలిపెడ్ మైదానంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ కలయిక సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొద్ది రోజుల క్రితం స్వర్గస్తులైన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి పెద్ద లోటని,దేశంలోనే పేద వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలను పెట్టిన మహనీయుడని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం మండల ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని,అందులో భాగంగానే నూతన సంవత్సరంలో ప్రతి నియోజకవర్గానికి ముడువేల ఐదువందల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఐతే ఈ నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో పేద ప్రజలు ఎక్కువగా ఉంటారని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి ఐదువేల ఇండ్లు కావాలని అడిగానని,ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి సర్పంచులను,ఎంపీటీసీలను,జడ్పిటిసిని గెలిపించుకోవాలని అన్నారు. ఈమధ్య కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరణకు గురైన కొంతమంది వ్యక్తులు నేను మాట్లాడిన దాన్ని వక్రీకరించి వేరే విధంగా ప్రసారం ప్రచారం చేస్తున్నారని,పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఎవరు నడుచుకున్న బహిష్కరించే హక్కు జిల్లా అధ్యక్షుడికి ఉంటుందని,బహిష్కృత నేతలు పార్టీలో కొనసాగాలంటే తప్పనిసరిగా మండల కమిటీ ఆమోదం ఉండాలని తెలిపారు. ఎస్సీ సెల్ వెంకటాపురం మండల అధ్యక్షుడిగా గడ్డం శ్రీనును ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,పిఎసిస్ చైర్మన్ చిడెం.మోహన్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు మన్యం.సునీల్ బాబు,బి–బ్లాక్ అద్యక్షులు చిడెం.సాంబశివరావు,యూత్ మండల అధ్యక్షులు చిట్టెం.సాయికృష్ణ,మాజీ ఎంపీటీసీలు గార్లపాటి.రవి,కొండపర్తి. సీతాదేవి,నాయకులు శ్రీరాముల.రమేష్,ధనపనేని. నాగరాజు,మదుకూరి.ప్రసాద్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా సి.ఐ బండారి.కుమార్,ఎస్సై కొప్పుల.తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎలాంటి విధ్వంసకరమైన సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

ఓరుగల్లు కోటలో విద్యార్థుల సందడి

– కాకతీయుల ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించిన గైడ్ రవి

వరంగల్ సిటీ, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి): కాకతీయ సామ్రాజ్యమైన ఖిలా వరంగల్ కోటను మంగళవారం నగరానికి చెందిన మాస్టర్ జి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సందర్శించారు. స్వయంభు దేవాలయం, కళా తోరణాలను చూసి రాతి మట్టి కోటల అందాలను తిలకించారు. పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ విద్యార్థులకు ఖిలా వరంగల్ కళాఖండాల గూర్చి చక్కగా వివరించారు. నాటి కాకతీయుల వైభవాన్ని పిల్లలకు ప్రత్యక్షంగా చూపించారు. పిల్లలంతా సంతోషంగా కేరింతలతో ఓరుగల్లు కోటలో గడిపారు. ఈ సందర్భంగా కాకతీయుల చరిత్రను చక్కగా వివరించిన పర్యాటకశాఖ గైడ్ రవి యాదవ్ కు వారంతా ధన్యవాదాలు తెలిపారు.

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ కు ఘన నివాళి

వరంగల్ సిటీ, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):

దివంగత మాజీ భారత ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ సంతాప దినాలలో భాగంగా గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని దూడయ్య ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని తూర్పు కోట హనుమాన్ సెంటర్ లో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ పతనావస్థలో ఉన్నప్పుడు వారి సంస్కరణలతో నాడు అభివృద్ధి పథంలో నడిపిన మహా నేత అని, తెలంగాణ ఆవిర్భావానికి మూలకర్త, అమరుల త్యాగానికి స్పందించి రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన నేత అని కొనియాడారు. వారి పరిపాలన దక్షత దేశ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు బెడదా వీరన్న, సంగరాబోయిన చందర్, బోలుగొడ్డు శ్రీనివాస్, అల్లం కేశవరాజు, షబ్బీర్, రాంబాబు, మైదం లత, మీదుదుల రాణి, గిరి, రఘు, బోలెషా, శ్రీనివాస్, రాజు, కుమార్,శివ, శివాజీ లతో తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అల్లేపు శ్యామ్ సుందర్

సంగెం,(ప్రజాజ్యోతి):

వరంగల్ జిల్లా సంగెం మండల ప్రజలకు నాయకులకు అధికారులకు యువతకు వరంగల్ జిల్లా బిసి బహుజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లేపు శ్యామ్ సుందర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటిలో ఆనందాలను నింపాలని,మంచి ఆరోగ్యం అందించాలని ఆయన ఆకాంక్షించారు. 2025వ సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని, ఆకాంక్షలు, లక్ష్యాలు,వి జయాలు సాధించాలన్నారు. యువకులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యం దిశగా అడుగులు వేయాలని అన్నారు.

పార్కులలో పునరుద్ధరణ పనులు చేపట్టండి

– బల్దియా కమిషనర్
డా. అశ్విని తానాజీ వాకడే

వరంగల్ సిటీ, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి): పార్కులలో పునరుద్ధరణ పనులు చేపట్టాలని బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఉద్యానవన అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో హార్టికల్చర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా 27 పార్కులలో దెబ్బతిన్న వివిధ అభివృద్ధి పనులను చేపట్టాల్సిన అవసరం ఉందని ఇందుకోసం ఉద్యానవన, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సిబ్బంది సమన్వయంతో వేగవంతంగా పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పార్కులలో దెబ్బతిన్న ఓపెన్ జిమ్ పరికరాలు, పిల్లలు ఆడుకునే ఆట పరికరాలు గుర్తించి వాటికి వెంటనే మరమత్తులు చేసి దెబ్బతిన్న లైటింగ్ ను తిరిగి ఏర్పాటు చేయాలని ఇందుకోసం అంచనాలు తయారు చేయాలని తెలిపారు. పార్కుల్లో నీటి సరఫరా సమస్యలు ఉంటే ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని, పార్క్ లలో గ్యాప్ ప్లాంటేషన్ చేపట్టాలని కొత్తగా నిర్మించిన పార్కుల్లో ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేసేలా చూస్తూ వాకర్స్ అసోసియేషన్స్ వారి సహకారంతో పార్కు లు సమర్థవంతంగా నిర్వహించేలా చూడాలని అన్నారు. వివిధ రకాల కారణాలతో పార్క్ లలో పడిపోయిన, దెబ్బతిన్న గోడలు తదితర సివిల్ పనులను గుర్తించి వాటి పునరుద్దరణకు అంచనాలు సిద్ధం చేయాలని అన్నారు. సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)కింద షాపింగ్ మాల్స్ ఇండస్ట్రీస్ వారి ఆర్థిక సహకారంతో పనులు పనులు పూర్తి చేసేలా చూడాలని, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్ జీ టి) వారి ఆదేశం మేరకు కోట చెరువు ప్రాంతంలో గ్రీనరీ ఏర్పాటు చేయడానికి రెండు వరుసల్లో మొక్కలను నాటేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి తో పాటు ఈఈ మహేందర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రిన్సి, అశ్విని, అనూహ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల పెంచాలి

– తెలంగాణ డయాగ్నస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలి
– ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించాలి

మరిపెడ,డిసెంబర్31(ప్రజాజ్యోతి) ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు జరిగే విధంగా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ చూడాలని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రభుత్వ దవాఖానలో మొదటి మూడు నెలలో నమోదు అయ్యే విధంగా, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగే విధంగా చూడాలన్నారు. ప్రతి బుధవారం, శనివారాలలో క్రమం తప్పకుండా పిల్లలకు వ్యాక్సిన్ ఇచ్చి వివరాలను ఆన్లైన్లో తప్పకుండా నమోదు చేయాలన్నారు. టీబీ జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమం తప్పకుండామందులు వాడేలా చూడాలన్నారు. అసంక్రమిత వ్యాధులైన బిపి, షుగర్ ఉన్నవారికి మందులు అందజేయాలని తెలిపారు. తెలంగాణ డయాగ్నస్టికికి క్రమం తప్పకుండా రక్త నమూనాలను పంపాలన్నారు. అదేవిధంగా ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. అనంతరం రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధిరికి డాక్టర్ గుగులోతు రవి, డాక్టర్ స్వామి, సూపర్వైజర్లు కృష్ణ, ఆచార్యులు, సుదర్శన్, లక్ష్మీ మాధవి, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

నేరాలపై నియంత్రణకు ప్రత్యేక చర్యలు

– ములుగు జిల్లా ఎస్పీ శబరీష్
– మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శబరీష్

ANNUAL PRESS MEET - 2024
MULUGU DISTRICT POLICE

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి): గత సంవత్సరంతో పోల్చి చూసుకుంటే 2024 సంవత్సరంలో జిల్లాలో క్రైం రేటు పెరిగిందని,నేరస్తులకు వారు చేసిన నేరానికి తగ్గ శిక్షలు విధించడంలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం ఆన్వల్ మీట్ పై మీడియా సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. ములుగు జిల్లాలో 375 సిసి టివి కెమెరాలను కలిపి కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం ద్వారా నేరాల తగ్గింపు,కేసులను ఇన్వెస్టిగేషన్ చేయడం సులభతరం అయిందని అన్నారు. 2024 సంవత్సరం లో ముఖ్యంగా విసిబుల్ పోలీసింగ్ ద్వారా చట్ట విరుద్ధంగా ట్రాన్స్ పోర్ట్ చేస్తున్న పిడిఎస్ రైస్, ఇసుక,గంజాయిని అరికట్టడం జరిగిందని, దీనిలో భాగంగా 59 కిలోల గంజాయిని పట్టుకోవడం జరిగిందని అన్నారు. అంతేకాక ఎఫ్ఐఆర్ నమోదులో ఎటువంటి తారతమ్యతలను ఉపేక్షించడం లేదని,గత సంవత్సరంలో జిల్లాలో 1597 కేసులు నమోదు కాగా 2024 సంవత్సరం డిసెంబర్ 27 వరకు 2148 కేసులు నమోదయ్యాయని ఎస్పీ పేర్కొన్నారు. 2024 సంవత్సరంలో రేప్ కేసులు 2023 సంవత్సరం కన్నా తక్కువ నమోదయ్యాయని ఎస్పీ వివరించారు. 2024 సంవత్సరంలో జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా మేడారం, ఎంపీ ఎలక్షన్ ను నిర్వహించడం జరిగిందని,మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పార్లమెంట్ ఎన్నికలు, వివిఐపి పర్యటనల సమయంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నేరాలను నివారించడంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో సైబర్ నేరాలతో పాటు మత్తుపదార్థాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని,భరోసా సెంటర్ ఏర్పాటు, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో నివారణ చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలునివారించామని, యువతకు క్రికెట్ అండ్ వాలీబాల్ టోర్నమెంట్లు నిర్వహించి వారికి మత్తు వల్ల కలిగే నష్టాన్ని తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ,ములుగు అదనపు ఎస్పీ సదానందం, డిఎస్పీ డిసిఆర్బీ కిశోర్ కుమార్,ములుగు డిఎస్పీ రవీందర్,ఎస్బీ ఇన్స్పెక్టర్ అజయ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమేష్,సిఐలు అనుముల శ్రీనివాస్, రవీందర్,అన్ని మండలాల ఎస్సైలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవండి

– మరిపెడ ఎస్సై బొలగాని సతీష్

మరిపెడ,డిసెంబరు31(ప్రజాజ్యోతి) మవిద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు క్రమశిక్షణతో ముందుకుసాగాలని మరిపెడ సబ్ ఇన్స్పెక్టర్ బొలగాని సతీష్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని గ్లోబల్ ప్రయివేటు పాఠశాలలో ప్రిన్సిపల్ బెన్ని ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్ అవేర్ నెస్ కార్యక్రమానికి కరస్పాండెంట్లు జరుపుల కాలు నాయక్,షేక్ అఫ్జల్ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ సమాజంలో చాలా అసాంఘీక శక్తులు టీనేజర్స్ ను చెడు వైపునకు మళ్లించేందుకు చూస్తాయని,వాటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో కూడిన చదువుని అభ్యసించాలని ఆకాంక్షించారు. అనంతరం ధైర్యంగా 31డిసెంబర్ సందర్భంగా పలు సూచనలు చేసిన విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ భోధన,భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

డ్రం సీడర్ ద్వారా దమ్ము చేసి వరి విత్తే విధానంపై రైతులకు అవగాహన

రాయపర్తి, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి. కాట్రపల్లి గ్రామం రాయపర్తి మండలంలో మంగళవారం డ్రమ్ సీడర్ ద్వారా దమ్ము చేసి నేరుగా వరి విత్తే విధానాన్ని క్షేత్రస్థాయి ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరిగింది అని మండల వ్యవసాయ శాఖ అధికారి వీరభద్రం తెలిపారు. ఈ పద్దతి ద్వారా 12కి/ఎకరం విత్తన మోతాదు ,కూలీల కొరత అధిగమించవచ్చు,పంట కొత ముందుగానే వస్తుంది, దాని వల్ల రెండవ పంట కూడా 7-10 రోజుల ముందు వితుకోవచ్,ఈ పద్ధతి ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం క్షేత్ర స్థాయి పద్ధతి ద్వారా రైతులకు అవగాహన కలిపిచండం జరిగింది ,ఈ కార్యక్రమంలో లోఏ.ఈ.ఓ పసరగొండ మనస్విని రైతులు కదు దురి నరేష్, బూడిద రవి తదితరులు పాల్గొన్నారు.

అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ

టేకుమట్ల డిసెంబర్ 31 ప్రజాజ్యోతి టేకుమట్ల మండలంలోని ఆశిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన జెట్టి మహేందర్ తండ్రి జెట్టి రాజయ్య మృతి చెందగా అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించిన మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి. వారి వెంట మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, మారం రామిరెడ్డి,భాస్కర్, బండారి మల్లయ్య,చంద్రయ్య,విష్ణు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పంచాయతీకార్యదర్శికి వీడ్కోలు సభలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 31

శ్రీ చింతలపూడి హరిశ్చంద్రా రెడ్డి
పంచాయితీ కార్యదర్శి
చెల్పూర్ గారికి
పదవి విరమణ
ఆత్మీయ అభినందన

ఉద్యోగ రీత్యా ప్రజలతో మమేకమై పనిచేస్తే పది కాలాలు వారికి గుర్తుండిపోతామని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి డిపిఓ లు అన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన చింతలపూడి హరిశ్చంద్రా రెడ్డి, పద్మా దంపతులకు చెల్పూర్ రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఘనంగా వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా హరిశ్చంద్రా రెడ్డి, గణపురం మండలంలో సుమారు 22 సంవత్సరాల పాటు సేవలు అందించడం గొప్ప విషయం అన్నారు. పనిచేసిన ప్రతిచోట వివాదరహితుడిగా ప్రజల మన్ననలు పొందారని అన్నారు. పాలకవర్గంలో ఎవరున్నా వివాద రహితుడిగా తన విధులు నిర్వహించడం వల్లే ఈరోజు ఆయన పదవీ విరమణ వీడ్కోలు సమావేశానికి పెద్ద సంఖ్యలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు సహచర ఉద్యోగులు ప్రజలు తరలివచ్చారని వారు ఈ సందర్భంగా అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయన తమ కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవనం గడపాలని వారు ఆకాంక్షించారు. అనంతరం తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మండల పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది చెల్పూర్ గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో హరిశ్చంద్రా రెడ్డి, పద్మ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ భాస్కర్,జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఉమ్మల్ల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా లేనట్లేనా?

మొదటి పేజీ తరువాయి

మొగుళ్లపల్లి డిసెంబర్ 31 ప్రజాజ్యోతి:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా రైతు భరోసా పథకం జాడేలేదని, ఇప్పటికే వానకాలంలో పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టిన రేవంత్ ప్రభుత్వం..ఈ రబీ సీజన్‌లోనైనా రైతు భరోసాను ఇస్తుందా..? లేదా..? అనే ఆందోళన అన్నదాతలను వెంటాడుతున్నదని, ఖరీఫ్‌లో పంటల సాగుకు సర్కారు పెట్టుబడి సాయాన్ని అందించకపోవడంతో వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తీసుకొచ్చి పంటలను సాగు చేశామని..అప్పటి అప్పులే ఇంకా తీరలేదని.. కొత్తగా అప్పులు పుట్టడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏడాదికి రెండు పంటలకు పెట్టుబడి సాయం అందడంతో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా పంటలను సాగు చేసుకున్నామని రైతులు పేర్కొంటున్నారన్నారు. రేవంత్ సర్కారు..ఇప్పుడిస్తాం..అప్పుడిస్తామనే ప్రకటనలు మాని రైతుభరోసా పథకం కింద వెంటనే అన్నదాతలకు పెట్టుబడి సాయాన్ని పంపిణీ చేయాలని చదువు అన్నారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ పంట పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టడంతో..ఈ యాసంగికైనా ఇస్తుందా..? అని అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. వానకాల పంటల సాగుకు రైతులు అప్పులు చేశారని, పంట చేతికొచ్చే సమయానికి వర్షాలతో పంటలు దెబ్బతిని అనుకున్న స్థాయిలో దిగుబడులు రాలేదని, దీనికి తోడు పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు ఏ విధంగా తీర్చాలో తెలియక అన్నదాతలు అవస్థలు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేలు ఇస్తుంటే, ఈ ప్రభుత్వం రూ.15 వేలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు రూపాయి కూడా చెల్లించకపోవడంతో రైతులు మండిపడుతున్నారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎకరానికి రూ.15000 చెల్లించాలన్నారు. ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలిచ్చిందని, రైతులను నిలువునా మోసం చేసిందని, పంట రుణాల మాఫీ సగం మందికి కూడా కాలేదన్నారు. ఎకరానికి రూ.7,500 చొప్పున రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పటికీ రూపాయి ఇవ్వలేదన్నారు. వానకాలం సీజన్ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టడంతో అన్నదాతలు అప్పులు చేసి పంటలను సాగు చేసుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వం రైతు భరోసాపై ప్రకటనలకే పరిమితమైందని చదువు అన్నారెడ్డి ధ్వజమెత్తారు.

మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్

2025 నూతన సంవత్సరం సరికొత్త ఆనందాలను, అంతులేని ఐశ్వర్యాలను, సుఖసంతోషాలను, ఆయు,ఆరోగ్యాలను ప్రసాదించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల జీవితాల్లో మార్పును తీసుకువచ్చేలా మీ అందరి సంకల్పబలంతో శాసనసభ్యులుగా ఎన్నికైన ప్రియతమ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి నిత్యం ప్రజల పక్షాన ఉంటూ ప్రజల కష్టాలే తన కష్టాలుగా భావించి ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందడంలో ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజలకు వారధిగా ప్రజల మన్ననలు పొందుతన్న మన నాయకుడు 2025వ సంవత్సరంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గం ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారని ఆశిస్తున్నాను. ఇందిరమ్మ రాజ్యం తీసుకు వచ్చేందుకు దళిత,గిరిజన, బహుజన,ఆదివాసీ,మైనారిటీ సహా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని తెలియజేయుటకు గర్వపడుతున్నాను. గ్యారంటీల అమలుతో తెలంగాణ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకు రావాలని నిరుద్యోగులకు జాబ్ కేలండర్ ద్వారా నియామకాలు,200 యూనిట్లు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ హామీలను అమలు చేస్తుంది మన ప్రజాప్రభుత్వం. దేశంలో ఎక్కడాలేని విధంగా ఒకేసారి రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేశాము.తాజాగా రాష్ట్రంలోని ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించబోతోంది మన ప్రజాప్రభుత్వం. ఇందిరమ్మ రాజ్యంలో అర్హతలే ప్రమాణికంగా,ప్రతి తెలంగాణ బిడ్డకు సంక్షేమ పథకాలను అందించేలా ప్రజాపాలన నిర్వహిస్తున్నామని తెలిపేందుకు సంతోషిస్తున్నాను. ఈ నూతన సంవత్సరాన.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం కలగాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటా సంక్షేమ సిరులు కురవాలని కోరుకుంటూ..మండల ప్రజలకు అధికారులకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అధికారి చేతి వాటం

మహాముత్తారం,డిసెంబర్ 31. ప్రజాజ్యోతి

ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించడానికి డబ్బులు వసూలు చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలని భాదితులు మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాస్ కు పిర్యాదు చేశారు.భాదితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దౌత్ పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసిన అధికారి ప్రసాద్ ఒక్కొక్క కుటుంబం నుండి 500 రూపాయల చొప్పున వసూలు చేశాడని భాదితులు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సర్వే చేపిస్తే ప్రజల నుండి డబ్బులు వసూలు చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలని భాదితులు ఎంపీడీఓ శ్రీనివాస్ కు పిర్యాదు చేశారు.పిర్యాదు చేసిన వారిలో అలాం సమ్మక్క తదండ్ల రజిత పెరం సునీత పొడెం రాజక్క తడండ్ల లక్ష్మీ కొప్పుల రామక్క తడండ్ల రజిత తడండ్ల మల్లమ్మ కుడిమేత మల్లక్క తడండ్ల పోషమ్మలు ఉన్నారు.

తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

– కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు

మొగుళ్లపల్లి డిసెంబర్ 31 ప్రజాజ్యోతి:

గడిచిన క్షణాన్ని స్మరిస్తూ..రాబోయే క్షణాన్ని ఊహిస్తూ..ఉదయించే ఉషస్సుల కోసం ఎదురుచూస్తూ నూతన సంవత్సరంలోకి అడివిడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ సందర్భంగా నూతన సంవత్సరానికి సంబంధించి మొగుళ్లపల్లి మండల ప్రజలకు పలు సూచనలు చేశారు. మండలంలోని ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. అధిక మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని యువకులకు సూచించారు. సంతోషకరమైన రోజుని..విషాదకరంగా చేసుకోవద్దన్నారు. సంతోషకరంగా, సురక్షితంగా నూతన సంవత్సర వేడుకలను తమ తమ కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి జరుపుకోవాలన్నారు.

అంతిమయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

టేకుమట్ల డిసెంబర్ 31 ప్రజాజ్యోతి

మండలంలోని ఆశిరెడ్డి పల్లె గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జెట్టి మహేందర్ వారి తండ్రి జెట్టి రాజయ్య అకాల మరణం చెందడంతో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ బిఆర్ఎస్ నాయకులతో అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. వారివెంట బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మాజీ ఎంపీటీసీ ఆది రఘు, మారం లింగారెడ్డి, మహమ్మద్ అక్రమ్, రాజయ్య,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాతృత్వం గొప్ప వరం - అందుకు దత్తత ఓ మార్గం

- జిల్లా సంక్షేమాధికారిణి శ్రీమతి కూచన శిరీష

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి): ములుగు జిల్లా కేంద్రంలోని బాల రక్షా భవన్ లో దత్తత పై దత్తత కొరకు దరఖాస్తు చేసుకున్న తల్లితండ్రులకు అవగాహన,సాంకేతిక సహకార కార్యక్రమం జరిగింది.పరిరక్షణ అధికారి హరికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమాధికారిణి కూచన శిరీష ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాతృత్వం గొప్పవరం అని అందుకు దత్తత ఓ మార్గం అని అన్నారు.తల్లితండులు పోషించలేక లేదా కొన్ని భాధాకరమైన సందర్భాలలో పసి పిల్లలను విడిచి పెట్టి వెళుతుంటారని, అలాంటి చిన్నారులను చేరదీసి మహిళాభివృద్ధి %ఒ% శిశు సంక్షేమ ఆధ్వర్యంలో సంరక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ చిన్నారులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వానికి పెద్ద భారం కాదాని,కానీ తల్లి ప్రేమను,తండ్రి ఆప్యాయతలను ఆ పిల్లల హక్కు కాబట్టి వారికి అవి చూడడం కొరకు ప్రభుత్వం పారదర్శకమైన పద్ధతిలో ఆన్ లైన్ విధానంలో దత్తత కార్యక్రమం నిర్వహించచడం జరుగుతుందని అన్నారు. తద్వారా ఎలాంటి అపోహాలకు తావులేకుండా చట్టబద్ధమైన విధానంలో పిల్లలు ప్రభుత్వం నుండి దత్తతకు ఇవ్వబడుతారని తెలిపారు.ప్రభుత్వం ద్వారా చట్టబద్ధమైన దత్తతను చేసుకోనివారిపై చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు. అనంతరం పరిరక్షణాధికారి హరికృష మాట్లాడుతూ.. దత్తత మార్గదర్శకాలను ఈ కార్యక్రమంలో పాల్గొన్న దత్తతకోరు తల్లితండ్రులకు వివరించారు.ముఖ్యంగా దత్తత రకాలు,దత్తతకు అర్హత,దత్తత ఇచ్చేక్రమంలో అనుసరించు విధానాలు, దత్తత సందర్భంగా పాటించాల్సిన జాగ్రత్తలు, దత్తత అనంతరం పిల్లల పోషణ,సంరక్షణ,వారితో వ్యవహరించాల్సిన విధానం గురించి వివరించారు.రక్త సంబంధీకుల మధ్య జరిగే దత్తతను కూడా ఆన్ లైన్ లో సిఏఆర్ఏ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, లేకపోతే అది కూడా చట్టబద్ధంకాని దత్తత క్రిందకే వస్తుందని అన్నారు. ఆనంతరం వారి సందేహాలు నివృత్తి చేశారు.చివరగా ఆన్ లైన్ లో వారి సీనియారిటీని,స్థితిని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరిరక్షణ అధికారి (ఐసి) కృష్ణవేణి,ఎల్సీపిఓ సంజీవ, సిహెచ్ఎల్ కౌన్సిలర్,రజిని, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది స్వప్న,డిసిపియు సిబ్బంది సదయ్య,రాజు, దత్తతకోరు తల్లితండ్రులు, దత్తత తీసుకున్న తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

Organised by: District Child Protection Unit (Mission Vatsalya)
Women, Children, Disabled & Senior Citizens Department - Mulugu
District Welfare Officer Mulugu
Collector & District Magistrate Mulugu

రైస్ మిల్లు డ్రైవర్లకు కనీసవేతనం అమలుచేయాలి

తొర్రూరు, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)

రైస్ మిల్ డ్రైవర్లకు కనీస వేతనం అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియాట టి యు సి ఐ)మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూర్ ప్రాంత పరిధిలో గత ఆరు రోజులుగా రా రైస్ మిల్లు డ్రైవర్లు వేతనాల పెంపు కోసం సమ్మె నిర్వహిస్తున్నారని అన్నారు. యజమానుల పిలుపుతో మంగళవారం తొర్రూరులోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో జరిగిన చర్చలు విఫలమైన అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన కార్మికుల నుద్దేశించి ప్రసంగించారు.పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల అన్ని రకాల ధరలు ఆకాశాన్నింటి కార్మికులు వారి కుటుంబాలు ఖర్చుల భరించలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రా రైస్ మిల్ యజమానులు సానుకూలంగా ఆలోచించి పెంచాలని వేతనాలను పెంచాలని కోరారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ప్రతి కార్మికుడికి 26000 ఇవ్వాలని సామాజిక భద్రత కింద తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం హమాలి అండ్ మిల్లు డ్రైవర్స్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వారిని వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు యాకయ్య , ప్రధాన కార్యదర్శి బాలు , కార్యవర్గ సభ్యులు శ్రీను, వెంకన్న, అనిల్, భాష ,శివ, రవీందర్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మాదిగ జర్నలిస్ట్ ఫోరం మరిపెడ మండల అధ్యక్షుడిగా వెంకన్న మాదిగ

మరిపెడ,డిసెంబర్ 31(ప్రజా జ్యోతి)

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం. జె. ఎఫ్. మరిపెడ మండల అధ్యక్షులుగా చింత వెంకన్న ను నియమించడం జరిగిందన్నారు. ఈ మేరకు నియామక పత్రం మహబూబాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ. ఎం. ఎస్ .పి. జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య, మాదిగ. సీనియర్ జర్నలిస్ట్ జిన్నా లచ్చయ్య,వంకాయలపాటి తిరుమలరావు, చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం. జె. ఎఫ్.మరిపెడ మండల అధ్యక్షులుగా చింత వెంకన్న ను నియమించడం జరిగింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎం. జె .ఎఫ్.మాదిగ జర్నలిస్టుల ఫోరం. మాదిగ జర్నలిస్టు అందరినీ ఏకం చేసి జాతి ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని మరిపెడ మండల మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు చింత వెంకన్న అన్నారు.మంగళవారం మరిపెడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆయన మాట్లాడుతూ మాదిగల ఆంక్షలు మేరకు మాదిగ జాతి ఉద్యమంలో నా వంతు పాత్ర కల్మషం లేకుండా నిర్వహిస్తానని నాపై నమ్మకంతో నాకు అప్పజెప్పిన బాధ్యతను మరింత బలాన్నిచ్చిందని తన ఎన్నిక కు సహకరించిన ఎం. ఎస్. పి .జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ,గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్ల అనిల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్, మాదిగ, ఎం .ఎస్. పి జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ, మరిపెడ మండలం ఎంఆర్పిఎస్ మాజీ అధ్యక్షులు జినక స్వామి మాదిగ, కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు తప్పెట్ల సురేష్, మరిపెడ మండల జర్నలిస్ట్ లు భాష్పాంగు సోమన్న మాదిగ, భాష్పాంగు, వెంకన్న మాదిగ, తప్పెట్ల ఉపేందర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

తొర్రూరు, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)

తొర్రూరు మండలం పోలెపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ, విద్యార్థి బృందం ముందస్తుగా 2025 నూతన సంవత్సర సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోఅందమైన రంగవల్లికలను తీర్చి దిద్దడంతోపాటు, కేక్ కట్ చేయడం,మిఠాయి పంపకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భీమా,సహఉపాధ్యాయులు శ్రీనివాస రావు ,స్వాతి,ఝాన్సీ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎల్లమ్మ రిపాల్గొన్నారు.

బచ్చన్నపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్

బచ్చన్నపేట డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):

మండల ప్రజలకు , రైతు సోదరులకు, అధికారులకు, వ్యాపారస్తులకు, యువతకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 2025 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలుగాలని ఆకాంక్షించారు. సంవత్సరాలు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి. కానీ ప్రతీ కొత్త సంవత్సరం ఎన్నో ఆశలను, మరెన్నో ఆశయాలను మోసుకొస్తుంది. మనం ఇప్పటివరకు చేయలేనివి, ఈ కొత్త ఏడాదిలో అయినా పూర్తి చేయాలని గుర్తు చేస్తుంది. కాలం ఆగదు, గడిచిన క్షణం వెనక్కి రాదు. కాలం ఎలా అయితే ముందుకు వెళ్తుందో, అలాగే మనమంతా కూడా ముందుకు వెళ్లాలి, పురోగమించాలి. అనుకున్న పనులు నెరవేరాలి, అన్ని శుభాలు జరగాలి అని ఆశిద్దాం. భవిష్యత్తు బాగుండాలని కలలు కందాం, ఆ కలలు నెరవెర్చుకునే దిశగా అడుగులు వేద్దాం అని ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్, సీఎం కప్ లో సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం

రాయపర్తి, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల రాయపర్తి లో చదువుతున్న విద్యార్థులు కీర్తన ,ప్రసన్న, రిషిత, శృతి, వైష్ణవి తేజ, సంధ్య,సుమలు స్టేట్ లెవెల్ హాండ్ బాల్ “సిఎం కప్” లో సిల్వర్ మెడల్ సాధించారు.అందుకు గాను కోచ్ సరస్వతి ని మరియూ విద్యార్థులను మంగళ వారం అభినందించిన ప్రిన్సిపాల్ సరిత మరియు కళాశాల అధ్యాపకుల బృందం.

కొత్త కాలనీల అభివృద్ధికి కృషి

– 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి

వరంగల్ సిటీ, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి): డివిజన్ లో క్రొత్తగా వెలుస్తున్న కాలనీలలో ప్రజలకు మౌళిక సదుపాయములు కల్పించి అభివృద్ధి చేయటానికి శాయశక్తుల కృషి చేస్తానని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. మంగళ వారం ఉర్సు ఎల్లమ్మ తాళ్ళ మండువ వద్ద నూతనముగా ఇండ్లు నిర్మించుకున్న వారు తమ ప్రాంతానికి ఎల్లమ్మ కాలనీ పేరు నామకరణ చేసిన బోర్డును కార్పొరేటర్ మరుపల్ల రవి ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే ఈ ప్రాంతంలో వీధి దీపాలు, మిషన్ భగీరథ పైపు లైన్, మొరం రోడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో డ్రైనేజి, సి సి రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. నల్ల కనెక్షన్ పొందు వారు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్నచో అధికారులు నల్ల మంజూరు చేస్తారని, ఇండ్ల లోని చెత్తచెదారం తీసుక వెళ్ళుటకు స్వచ్ఛ ఆటో ను ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. కార్యక్రమంలో 40వ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు పూజారి విజయ్,

Cell: 9440264060

కాలనీ వాసులు బండారి అరవింద్, వడ్లకొండ రాంబాబు, బండ యాదగిరి, గునుగంటి రామచంద్రం, బుదాటి వెంకటేశ్వర రావు, సట్ల స్వామి, ఓదెల రవీందర్, మొతుకూరి శేషగిరి రావు, భూక్యా యాక్య నాయక్, జవాన్లు పోలేపాక కొమురెల్లి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఇస్రో రాకెట్ విజయోత్సవం

– దేశంలో యువత శాస్త్రీయ విధానంవైపు ఆలోచించాలి

– భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రవి

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి): ములుగు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఇస్రో ప్రయోగించిన రాకెట్ విజయోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చడం జరిగింది.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ జన్ను రవి మాదిగ మాట్లాడుతూ.. భారత దేశంలో యువత శాస్త్రీయ విధానం వైపు ఆలోచించాలని,మూఢ నమ్మకాలను రూపు మాపాలనే ఉద్దేశంతో విజయోత్సవం జరుపుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కో కన్వీనర్ నద్దునూరి రమేష్, అంబేద్కర్ భవన్ %�డ% విగ్రహ నిర్మాణ సమితి చైర్మన్ నెమలి నర్సయ్య

మాదిగ, కాశిందేవిపేట మాజీసర్పంచ్ అహ్మద్ పాషా,ఓరుగంటి అనిల్,మాదారపు రాజు, అలువాల రాజు కుమార్, సామర్ల నరేష్,బొచ్చు సమ్మయ్య,ఎండి మౌలానా, రత్నం ప్రవీణ్,కలువల రవీందర్,రత్నం దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు తిలక్ బాబు పార్థివ దేహానికి, రాష్ట్ర జిల్లా ప్రెస్ క్లబ్ నాయకుల నివాళులు

శాయంపేట డిసెంబర్ 31

ప్రజా జ్యోతి : నవ తెలంగాణ పాత్రికేయుడు బాల్నే తిలక్ బాబు మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు, విషయం తెలుసుకున్న గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, పూర్వ అధ్యక్షులు, వరంగల్ వాయిస్ డిజిటల్ ఈవెనింగ్ ఎడిషన్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఢీంబాయ్ టీవీ న్యూస్ ఛానల్ సీఈవో వేముల సదానందం నేత, మన తెలంగాణ స్పెషల్ కరస్పాండెంట్, టి యు డబ్ల్యూ జే ,ఐ జే యు జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకటరమణ, టి యు డబ్ల్యూ జే 143 రాష్ట్ర నాయకుడు లెనిన్, నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ దయాసాగర్, సీనియర్ జర్నలిస్ట్ సోమ నరసయ్య, ఐజేయు నాయకుడు మధు, గుంటి విద్యాసాగర్, తాసిల్దార్ సత్యనారాయణ, సీఐ రంజిత్ రావ్, ఎస్ఐలు పరమేశ్వర్ ,ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం

ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు వార్త దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి చెరుకు వేణు ప్రసాద్, వన్ ఇండియా వరంగల్ జిల్లా ప్రతినిధి బండారి ప్రమోద్ కుమార్, శాయంపేట మండల మాజీ ఎంపిపి, వేజ్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్ తదితరులు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.బాల్నే తిలక్ బాబు మృతి పట్ల వారు సంతాపం తెలిపారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పదవి విరమణ ఆత్మీయ సభలో పాల్గొన్న మాజీ కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్

హసన్ పర్తి,డిసెంబర్-31(ప్రజాజ్యోతి): ఎంపీడీవో (ఈ టి సి) హసన్ పర్తి లోజూనియర్ ఫాకల్టీ లో పని చేస్తూన్న శ్రీ వి. సాయి చరణ్ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా హసన్ పర్తి డిఆర్డిఏ లో మంగళవారం ఏర్పాటుచేసిన పదవి విరమణ ఆత్మీయ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కూడా చైర్మన్ శ్రీ సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ హాజరయ్యారు. అనంతరం సాయి చరణ్ కి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ ... గత 34సంవత్సరాలుగా పంచాయతీరాజ్ శాఖలో వివిధ హెూదాల్లో పనిచేశారన్నారు. సాయి చరణ్ ఏ మండలంలో పనిచేసిన మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఉద్యోగ కాలంలో ఎలాంటి మచ్చలేకుండా పనిచేసిన వ్యక్తి సాయి చరణ్ అని తెలిపారు. ఉద్యోగులకు ఎన్ని రోజులు పనిచేసిన పదవి విరమణ తప్పదని తెలిపారు.

మహా నగర ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు

– మేయర్ గుండు సుధారాణి

వరంగల్ సిటీ, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి): వరంగల్ మహా నగర ప్రజలకు గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని, ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపాలని, అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మేయర్ ఆకాక్షించారు.

బచ్చన్నపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి

బచ్చన్నపేట డిసెంబర్ 31(ప్రజాజ్యోతి): బచ్చన్నపేట మండల ప్రజల జీవితాల్లో ఈ నూతన సంవత్సరం సుఖశాంతులు నింపాలని, కొత్త ఆశలు, ఆకాంక్షలతో ఉత్సాహంగా నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి,అన్నారు. మంగళవారం బచ్చన్నపేట లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.2025 సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షింస్తున్నారు . ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అభిలాషిస్తున్నాని . కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని, ఎల్లవేళలా మంచి జరగాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, ఇదే స్ఫూర్తితో కొత్త సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ రాష్ట్రం ప్రగతి పథాన పయనింపజేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కి భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నాన్నారు 2025నూతన సంవత్సరంలో మరింత పట్టుదల, కృషితో ఎలాంటి సవాళ్లనైనా దీటుగా ఎదుర్కొని విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపునందించే సంవత్సరం కావాలన్నారు.

సీనియర్ జర్నలిస్టు మృతి,

సంతాపం తెలిపిన జర్నలిస్టు మిత్రులు

శాయంపేట డిసెంబర్ 31 ప్రజా జ్యోతి: హనుమకొండ జిల్లా శాయంపేట గ్రామానికి చెందిన నవతెలంగాణ సీనియర్ జర్నలిస్ట్ బాల్నే తిలక్ బాబు మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న ప్రెస్ మిత్రులు శాయంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భౌతిక దేహాన్ని సందర్శించారు. పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాలేశ్వరం నర్సయ్య, గౌరవ అధ్యక్షులు చల్ల రాజిరెడ్డి, సభ్యులు వేణు, బుచ్చిబాబు, రాజేందర్, వంశీ, రాజు, కృష్ణ, కార్తీక్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా కొనసాగుతున్న ధ్యాన మండప నిర్మాణ పనులు, దేవాలయ పనులు

భీమదేవరపల్లి డిసెంబర్ 31 ప్రజా జ్యోతి... తెలంగాణలోని ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో రానున్న బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని దేవాలయ అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మండలం లోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థాన ప్రాంగణంలో ధ్యాన మండప నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి సత్యయ్య గౌడ్ జ్ఞాపకార్థం రూ.35 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టారు. ధ్యాన మండపంలో జనవరి 10న స్వామివారి కళ్యాణోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం దేవాదాయ శాఖ వరంగల్ జోన్ ఇంజనీరింగ్ విభాగం డీఈ, ఏఈ, దేవస్థానం ఈవో కిషన్ రావు పనులను పరిశీలించారు. అదేవిధంగా ఆలయంలో దేవాలయానికి వెస్తున్న కలర్స్, విగ్రహాలకు కలర్లను వేస్తున్నారు. ఇట్టి పనులను కార్యనిర్వాహణాధికారి పి కిషన్ రావు పర్యవేక్షణలో చురుకుగా కొనసాగుతున్నాయి.

ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఆత్మకూరు, డిసెంబర్ 31, (ప్రజా జ్యోతి):

జనవరి 5న జరిగే ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్ లోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దె సమీపంలో గల జి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో పరకాల నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ నెల 5 న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను వియవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల ప్రోత్సాహంతోనే తాను పరకాలను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ధైర్యం వస్తుందని తెలిపారు. మొగిలిచర్ల, గొర్రెకుంట, విశ్వనాధపురం లో సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. నాయకులు కార్యకర్తలు నాయకత్వాన్ని పెంచుకోవడానికి ప్రజల్లో విశ్వాసాన్ని నమ్మకాన్ని పెంచుకోవాలన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు దేశానికి తన జీవితాన్ని అంకితం చేశారని,నిబద్ధత నీతి నిజాయితీగల గొప్ప వ్యక్తి అని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి గ్రామాలలో పేదలను ఆర్థికంగా బలపడేలా చేశారన్నారు. సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత, తదితర పథకాలను అమలు చేశారని తెలిపారు.

చదువు తోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

సిడబ్ల్యూసి సభ్యులు దామోదర్

హసన్ పర్తి,డిసెంబర్, (ప్రజాజ్యోతి): విద్యార్థులకు విద్యతోనే అసలైన వికాసం కలుగుతుందని, ప్రతివిద్యార్థి విద్యపై పూర్తిగా దృష్టికేంద్రీకరించి చదవాలని సిడబ్ల్యూడి సభ్యులు,మోటివేషనల్ స్పీకర్, కజాంపురం దామోదర్ అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమానికి ఇంచార్జ్ హెడ్మాస్టర్ అజీముద్దీన్ అధ్యక్షత వహించగా,ముఖ్య వక్తగా దామోదర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. విద్యార్థులంతా తమశక్తియుక్తులను పూర్తిగా కేంద్రీకరించి తమనుతాము మరితగా మెరుగుపరచుకోవాలని అన్నారు. కష్టపడి ప్రణాళికాబద్ధంగా చదివితే ఏ అంశాన్నైనా వంటబట్టించుకోవచ్చని, పరీక్షలముందు హడావుడి పడేకంటే మొదటినుండే క్రమపద్ధతిలో చదివితే ఎలాంటి ఒత్తిడి ఉండదని అన్నారు. ఉన్నతపాఠశాలలోనే విద్యార్థులంతా చదువుతోపాటు, వినయం, విధేయత, సంస్కారంఅలవరచుకోవాలని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, సామాజిక అంశాలపై పరిజ్ఞాన్నన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తప్పుడు ఆలోచనలు చేయకుండా ఉత్తమమైన అలవాట్లు, క్రమశిక్షణ, చక్కటి భవిష్యత్తుకోసం ఒక లక్ష్యం పెట్టుకొని శ్రమిస్తే విజయం మీదేనని అన్నారు.సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్ మాట్లాడుతూ ' సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలకు బలికావద్దని, ఇంటిలోని నానమ్మ, అమ్మమ్మ, తాతయ్యలతో ప్రేమగా, మర్యాదగా మెలగాలని అన్నారు. ఉపాధ్యాయులు విజయలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కార వికాస శిక్షణ

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ

హసన్ పర్తి,డిసెంబర్-31(ప్రజాజ్యోతి):

పోషకాహారంతో విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుందని లయన్స్ అధ్యక్షులు మినుముల కృపాకర్ అన్నారు. హసన్ పర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు స్థానిక లయన్స్ అధ్యక్షులు మినుముల కృపాకర్ పండ్లు పంపిణీ చేశారు. మంగళవారం ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో కృపాకర్ మాట్లాడుతూ గత నెల రోజులుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ మేరకు విద్యార్థులు ఆకలికి ఇబ్బంది పడకూడదనే తలంపుతో పోషకాహార నిమిత్తం పండ్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. గత పదిహేడు సంవత్సరాలుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకుని వారికి మౌళిక సదు పాయాలకై కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. బాలురు పాఠశాల నందు ఉపా ధ్యాయులకు కుర్చీలు, ఫ్యానులను బహుకరించామని తెలిపారు .భవిష్యత్తులో విద్యార్థుల ప్రయోజనాలకోసం మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ మేరకు లయన్స్ సభ్యులు నాగమల్ల సుధీర్, చిలగాని మోహన్, తోట సంపత్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

LIONS CLUB
HASANPARTHY
Dist. 320F

రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

భీమదేవరపల్లి డిసెంబర్ 31 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెప్యాల ప్రకాష్(2025) నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.కొత్త ఆశలు, ఆకాంక్షలతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కొత్త నిర్ణయాలు, కొత్త లక్ష్యాలు, కొత్త వేడుకలు కొత్త ఉత్సాహంతో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. 2025 సంవత్సరంలో ఇంటింటా ఆనందాలు,ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలు,ఆరోగ్యం, అష్టైశ్వర్యాలతో,వెలుగొందాలని రాష్ట్ర ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలియజేశారు.

హనుమకొండ జిల్లా ఏపీవో అధ్యక్షుడుగా కుమారస్వామి

భీమదేవరపల్లి డిసెంబర్ 31 ప్రజా జ్యోతి

హనుమకొండ జిల్లా ఏపీఓ అధ్యక్షులుగా మండల ఎపిఓ పెర్కాండ్ల కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళ వారం హనుమకొండలోని డిఆర్డిఏ కార్యాలయం లో సమావేశమైన మహాత్మా గాంధీ జాతియ ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమ అధికారులు సమావేశమై భీమదేవరపల్లి మండల ఏపీఓ కుమారస్వామిని జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కుమార్ స్వామి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లాలోని మండల ఏపీవో లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏపీవో సంఘా అధ్యక్షుడిగా పి. కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అయినవోలు మండల ఏపీఓ నక్క కుమారస్వామి, శాయంపేట మండల ఏపీఓ కీర్తి అనిత ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా కమలాపూర్ ఏపీఓ రమేష్ ను, కోశాధికారిగా ధర్మసాగర్ ఏపీవో మార్క సంపత్ ను, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

భీమదేవరపల్లి డిసెంబర్ 31 ప్రజా జ్యోతి... గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని వంగర గ్రామానికి చెందిన మామిడాల శ్రావణ్ కుమార్ 44 సంవత్సరంలు మానసిక పరిస్థితి బాగా లేక రోడ్లపై తిరుగుతూ ఎవరు అన్నం పెడితే తినుకుంటూ ఉండేవాడు. మృతుడు మామిడాల శ్రవణ్ కుమార్ సోమవారం రాత్రి సమయంలో హవాల్దార్ పల్లె నుండి ముల్కనూరుకు రోడ్డుపై నడుచుకుంటూ వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనగా రోడ్డుపై వెళ్తున్న వారు చూసి 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి చికిత్స నిమిత్తం ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని భార్య మామిడాల రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.